# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

బుధవారం, తెలంగాణ
17 డిసెంబర్ 2025


## మేజర్ గ్రామ పంచాయతీల్లో అధికార పార్టీకి షాక్

### ఉనికి చాటుకున్న ప్రతిపక్ష బీఆర్ఎస్
### బలాన్ని నిరూపించుకున్న వామపక్షాలు
### సత్తాచాటిన రెబల్స్



**కోదాడ/నినాదం:** అధికార పార్టీ నియోజకవర్గ వ్యాప్తంగా అధిక స్థానాలు సాధించిన ఆనందం కన్నా మేజర్ పంచాయతీల్లో పార్టీ మద్దతుదారులు ఓటమిపాలు కావడం అధికార పార్టీని ఆందోళనకు గురిచేస్తోంది. మరోపక్క గత అసెంబ్లీ ఎన్నికల్లో నామమాత్రం పోటీ కూడా ఇవ్వలేక పోయిన ప్రతిపక్ష బీఆర్ఎస్ పంచాయతీ ఎన్నికల్లో పలుచోట్ల విజయం సాధించడం అధికారపార్టీ నేతలను ఆలోచనలో పడేసింది. ఎక్కడ తప్పు జరిగింది అభ్యర్థుల ఎంపికలో జరిగిన పొరపాట్లపై ఆరా తీస్తున్నారు. కోదాడ మండల పరిధిలోని అతిపెద్ద పంచాయితీగా ఉన్న కాపుగల్లులో అనూహ్యంగా బీఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించడం అధికార పార్టీని సంకటస్థితిలో పడేసింది. కాంగ్రెస్ బలంగా ఉన్నప్పటికీబీఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించడం గమనించదగ్గ విషయం. ఇదే మండ లంలో మరో పెద్ద పంచాయతీ గుడిబండలో ఎన్నికల ముందు ఉద్యోగానికి రాజీనామా చేసి వచ్చిన ఎస్ఐకి పార్టీ మద్దతు ఇవ్వగా గ్రామానికి చెందిన మండల పార్టీ అధ్యక్షుడు రెబల్ అభ్యర్థిని నిలిపి విజయం సాధించారు. ఇదే మండలం గణపవరంలో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థికి బీఆర్ఎస్ మద్దతు నివ్వడంతో పార్టీ మద్దతుదారు ఓటమిపా లయ్యారు. ఇక రెడ్లకుంటలో పార్టీ రెండు వర్గాలుగా విడిపోయి పార్టీ మద్దతుదారుడికి వ్యతిరేకంగా రెబల్ ను గెలిపించారు.

**అనంతగిరి లోను.. ఐదు స్థానాలు..**
అనంతగిరి మండలంలోను మేజర్ గ్రామపంచాయతీ గొండ్రియల గ్రామంలోనూ టిఆర్ఎస్ సత్తా చాటింది. మరో ముఖ్య గ్రామం తన చనుపల్లిలో కూడా టిఆర్ఎస్ మండల అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి విజయం సాధించారు.. ఇదే మండలానికి చెందిన మాజీ ఎమ్మెల్యే చందర్రావు స్వగ్రామం అనంతగిరిలో ఆయన ఎంపిక చేసి స్వయంగా ప్రచారం చేసినప్పటికి రెబల్ అభ్యర్థి ఇక్కడ విజయం సాధించారు. అమీనాబాద్, బొజ్జగూడెంతండా, త్రిపురవరం పెద్ద పంచాయతీల్లో బీఆర్ఎస్ విజయం సాధించింది. శాంతినగర్ సీపీఐ మద్దతుదారు విజయం సాధించారు. ఇక మొగలాయికోట, కొత్త గోల్ తండా లో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు గెలిచారు

**మోతేలో ఏడు స్థానాలు..**
.మోతె మండలంలో బీఆర్ఎస్ అనుకున్న దానికన్నా ఎక్కువ స్థానాలను సాధించి ఆశ్చర్యపరిచింది. నాయకుల మద్దతు లేకున్నా క్యాడర్ ఏకమై పోరాడి 7 పంచాయతీలు గెల్చుకున్నారు. ఈ మండలంలో రావిపహాడ్లో లో బీఆర్ఎస్ మద్దతుదారుడు 630 ఓట్ల మెజార్టీ సాధించడం గమనార్హం. నడిగూడెం మేజర్ పంచాయతీలో కాంగ్రెస్ మద్దతుదారులు 711 ఓట్ల మెజార్టీతో గెలుపొందగా ఈ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకట్రెడ్డి రామాపు రంలో 707 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కాగిత రామచంద్రాపురం, సిరిపురంలో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు విజయం సాధించగా కరివిరాల, ఎక లాస ఖాన్పేటలో బీఆర్ఎస్ గెలిచింది. మిగిలిన చోట్ల అధికార పార్టీ మద్దతుదారులు గెలిచారు

**మునగాల ఫలితంపై ఉత్కంఠ...**
అధికారపార్టీకి గట్టి మద్దతుగా ఉన్న మునగాల మండలంలో పంచాయతీ ఎన్నికలు పార్టీకి
గుణపాఠం నేర్పాయి. మేజర్ పంచాయతీగా ఉన్న మునగాలలో అభ్యర్థి ఎంపిక విషయంలో జరిగిన గందరగోళం వల్ల సుమారు 6 వేల ఓట్లు ఉన్న గ్రామంలో పార్టీ మద్దతుదారుడు కేవలం 5 ఓట్ల తేడాతో చావుతప్పి కన్ను లొట్టబోయిన చందంగా బయటపడ్డాడు. మునగాల ఫలితం పై మాజీ ఎమ్మెల్యే మల్ల యాదవ్ సైతం ప్రెస్ మీట్ పెట్టి అధికారాన్ని దుర్వినియోగం చేసి గెలిచినట్లుగా అధికార పార్టీ ప్రకటించుకుందని ఈ విషయంపై న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. మండలంలోని నేలమర్రి, రేపాల, మాధవరం, తిమ్మారెడ్డిగూడెం, వెంకట్రాంపురం, బరాఖత్గూడెం గ్రామాల్లో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులు అనూహ్యంగా విజయం సాధించగా కొక్కిరేణి, నారాయణగూడెం, నర్సిహులగూడెం, జగన్నాధపురం, కలకోవలో సీపీఎం మద్దతుదారు లు గెలుపొందారు. చిలుకూరు మండంలం బేత వోలు అధికార పార్టీ రెండుగా చీలిపోయి ఒకరిని మరొకరు ఓడించడానికి ప్రయత్నించారు. ఇక్కడ పార్టీ అభ్యర్థిని ఎంపిక చేయలేక చేతులెత్తేసింది. ఈ మండలంలో దూదియాతండా, మాధవగూడెంలో బీఆర్ఎస్, జెర్రిపోతులగూడెం, నారాయణపురంలో సీపీఐ అభ్యర్థులు విజయం సాధించారు.

**బలాన్ని నిరూపించుకున్న వామపక్షాలు**
సర్పంచ్ ఎన్నికలలో కోదాడనియోజకవర్గ పరిధిలో వామపక్ష పార్టీలు తమ బలాన్ని నిరూపించుకున్నాయి. నిర్ణయించుకున్న గ్రామాలలో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి గెలిచారు. సిపిఎం అభ్యర్థులు మునగాల మండలంలో 5, చిలుకూరు మండలంలో 1 స్థానంలో గెలుపొందారు. సిపిఐ అభ్యర్థులు చిలుకూరు మండలం 2, అనంతగిరి మండలంలో 1, కోదాడ మండలంలో 1 గెలుపొందారు. కొన్ని గ్రామాలలో వివిధ పార్టీలకు మద్దతిచ్చి గెలుపులో ప్రధాన పాత్ర పోషించాయి.

## ఏఎస్ రావు ప్రతిభ ఫలితాలలో సిటీ టాలెంట్ విద్యార్థుల ప్రతిభ





**సూర్యాపేట ప్రతినిధి డిసెంబర్ 16(నినాదం):** డాక్టర్ ఏఎస్ రావు అవార్డు కౌన్సిల్ వారు మంగళవారం ప్రకటించిన 35 వ సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్ష ఫలితాలలో సూర్యాపేట పట్టణంలోని సిటీ టాలెంట్ విద్యార్థులు తమ సత్తా చాటారు. పదవ తరగతి విద్యార్థులు సురభి, శాన్వి, వెంకట సాయి ,ప్రణవ్ ,విద్యాచరన్, తరుణ్, శ్రీ సాయి ,దేహిత రెడ్డి, శివాత్మిక ,దినేష్ ,మల్లిక్, అదేవిధంగా 9వ తరగతి నుండి జాగ్రని, దినేష్, సాయి, సాత్విక్ రాజ్, అక్షిత రెడ్డి, విష్ణువర్ధన్, జాతనాజ్, సాన్విరెడ్డి ,సిటీ ఎలైట్ హై స్కూల్ నుండి 9వ తరగతి నుండి శ్రీనిధి, జెస్సికా, మానసరెడ్డి, మొత్తం 17 మంది రెండవ స్థాయి అర్హత సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా సిటీ పాఠశాలల చైర్మన్ ఆర్ .ప్రకాష్ రెడ్డి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ఏఎస్ రావు ప్రతిభ పరీక్షలలో తమ పాఠశాల విద్యార్థులు ర్యాంకులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 2025 పదవ తరగతి ఫలితాలలో పాఠశాల స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిందని గుర్తు చేశారు. తమ పాఠశాల అభివృద్ధికి ప్రోత్సహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి. మురళీధర్ , హైలెట్ స్కూల్ ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, సుకృత రెడ్డి ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నిరసన కార్యక్రమాన్ని.. విజయవంతం చేయాలి

### డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత



**మునుగోడు డిసెంబర్ 17 (నిదానం):** జాతీయ ఉపాధిహామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్)లో మహాత్మా గాంధీ పేరును కేంద్ర ప్రభుత్వం తొలగింపునకు నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు బుధవారం నల్లగొండలోని క్లాక్ టవర్ సెంటర్లో ఉదయం 10 గంటల 30 నిమిషాలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా నలుమూల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా మహాత్మా గాంధీ చిత్రపటాలతో నిరసన వ్యక్తం చేయనున్నట్లు వెల్లడించారు. ఉపాధి హామీ పథకాన్ని నీరు గార్చేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని డీసీసీ ఆక్షేపించారు.

## కర్ల రాజేష్ మృతికి కారకులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

### పూర్తి ఆధారాలతో డీజీపీకి వినతిపత్రం అందజేసిన మంద కృష్ణమాదిగ



**కోదాడ/నినాదం:** కోదాడలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన చెందిన కర్ల రాజేష్ ను ఏ పిర్యాదు లేకుండానే చట్టవిరుద్ధంగా కస్టడీలోకి తీసుకొని తీవ్ర చిత్రహింసలు పెట్టి అతని చావుకు కారకులైన చిలుకూరు ఎస్సై మరియు కోదాడ రూరల్ సీఐ అలాగే ఇతర పోలీసు సిబ్బంది మీద తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, ' పద్మశ్రీ ' మంద కృష్ణ మాదిగ తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివదర్ రెడ్డి గారిని కలిశారు. ఈ మేరకు మృతుడి తల్లి కర్ల లలితమ్మతో కలిసి కర్ల రాజేష్ మృతికి సంబంధించిన సంపూర్ణ ఆధారాలు,సాక్ష్యాలు, సంబంధిత పత్రాలతో కూడిన మెమోరాండంను అందజేశారు. ఈ సందర్భంగా సంఘటనకు సంబంధించిన వాస్తవాలు, బాధిత కుటుంబం ఎదుర్కొన్న అన్యాయాన్ని డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. కేసును నిష్పక్షపాతంగా, వేగవంతంగా విచారించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోవిందు నరేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, జిల్లా అధికార ప్రతినిధి, ఏపూరి రాజు మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, హైకోర్టు అడ్వకేట్ దున్న అంబేద్కర్, అలాగే కర్ల రాజేశ్ తమ్ముడు కర్ల కమల్, ఎమ్మార్పీఎస్ అనంతగిరి మండల అధ్యక్షులు కొండపల్లి సూర్య ప్రకాష్, కర్ల ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు సీనియర్ నేత మురుగుల లక్ష్మయ్య మృతి



**సూర్యాపేట ప్రతినిధి, డిసెంబర్ 16 (నినాదం):** సిపిఎం సీనియర్ నాయకుడు కామ్రేడ్ మురుగుల లక్ష్మయ్య మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. జడ్పిటిసి, ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ ముకుందపురం సర్పంచ్ గా అనేక పదవులను చేపట్టిన ఆయన తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి కొరకు నమ్మిన కమ్యూనిస్టు సిద్ధాంతాల కోసం జీవితకాలం పోరాటాలను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా ఉంటూ రైతుల పక్షాన నిలబడి రైతుల సమస్యలను పరిష్కరించారు. ఆయన పార్థివదేహాన్ని స్వగ్రామం ముకుందాపురం తరలించారు. బుధవారం అంత్యక్రియలు జరగనున్నాయి.

## మూడో విడత ఎన్నికలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

- ఎస్పీ సునీతా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 16 (నినాదం) :** చివరి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు పటిష్టమైన పోలీసు భద్రత ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి అన్నారు. మొదటి, రెండవ విడతల ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా ముగియడంలో పోలీసు అధికారులు, సిబ్బంది ప్రదర్శించిన క్రమశిక్షణ, అప్రమత్తత ప్రశంసనీయమని పేర్కొన్నారు. అదే స్థాయిలో మూడవ విడతలో పెబ్బేర్, పానగల్, వీపనగండ్ల, చిన్నంబావి, శ్రీరంగాపూర్, మండలాల్లో మొత్తం 87 గ్రామపంచాయతీలకు గాను 06 గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. మిగిత మొత్తం 81 గ్రామపంచాయతీలకు 1300 మంది పోలీసు అధికారులు, సిబ్బందిచే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రకాల పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశామని చెప్పారు. ప్రతి ఒక్కరు బాధ్యతతో విధులు నిర్వహించి ఎన్నికల విజయానికి తోడ్పడాలని ఆమె కోరారు. మూడవ విడత ఎన్నికల సందర్భంగా పోలింగ్, కౌంటింగ్, ఫలితాల వెల్లడి వరకు ఎన్నికల భద్రత అనేది సమష్టి బాధ్యత అని, విధుల్లో ఉన్న సిబ్బంది సమయస్ఫూర్తితో అప్రమత్తంగా వ్యవహరించాలని, పోలింగ్ ప్రారంభం నుంచి ఫలితాల వెల్లడి వరకు ప్రతి నిమిషం జిల్లావ్యాప్తంగా పోలీసుల కఠిన పర్యవేక్షణ కొనసాగుతుందని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా 1300 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పూర్తి రక్షణతో పాటు 163 (144 సెక్షన్) ను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. సమస్యాత్మక, సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా బృందాలు, మొబైల్ ప్యాట్రోలింగ్, చెక్‌పోస్టులు నిరంతరం పనిచేస్తున్నాయని చెప్పారు. వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు ఎలాంటి భయం లేకుండా ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో సహాయక సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలపరిచే ఈ కీలక సమయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఎలాంటి అనుమానాస్పద ఘటనలు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు. శాంతియుత ఎన్నికలు, భద్రమైన ప్రజాస్వామ్యం లక్ష్యంగా పోలీసు సిబ్బంది రాత్రింబవళ్లు అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని ఎస్పీ తెలిపారు. విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, డీజేలు, బాణాసంచాకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు.

## బసవన్న గడ్డ కాలనీలో పడకేసిన పారిశుధ్యం







- పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- ప్రజా ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ నేతలు
- బీఆర్ఎస్ నేత షేక్ జహంగీర్ మండిపాటు

**వనపర్తి ప్రతినిధి, డిసెంబరు 16 (నినాదం):** వనపర్తి మున్సిపాలిటీ లోని 31 వ వార్డు బసవన్న గడ్డ కాలనీలో పారిశుద్ధ్యం పడకేసిందని బీఆర్ఎస్ నాయకులు, వార్డ్ ఇంచార్జ్ షేక్ జహంగీర్ మండిపడ్డారు. కాలనీలో ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోయిందని, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆయన విమర్శిం చారు. కాలనీలో చెత్తాచెదారాన్ని తొలగించాలని మునిసిపల్ సిబ్బందిని అడిగితే కాంగ్రెస్ పార్టీ నాయకులకు చెప్పాలని అంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బసవన్న గడ్డలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, అధికారులు స్పందించకుంటే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలం అందరం కలిసి శ్రమదాన కార్యక్రమం నిర్వహించి వీధులను శుభ్రం చేస్తామని షేక్ జహంగీర్ అన్నారు.

## జీపీ ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లు పూర్తి

- ఆర్ .ఓ. సుజాత



**చింతపల్లి, డిసెంబర్ 16 ( నినాదం) :** గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా తుది దశ పోలింగ్ కోసం మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీవో, మండల రిటర్నింగ్ అధికారి సుజాత తెలిపారు. మండలంలో ఉన్న 36 గ్రామపంచాయతీలకు గాను మూడు గ్రామ పంచాయతీల సర్పంచులు వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో, మిగిలిన 33 గ్రామపంచాయతీలో పోలింగ్ నిర్వహణ కోసం ఏర్పాట్లు సిద్ధం చేసినట్టు ఆమె తెలిపారు. మండలంలోని తక్కల్లపల్లి గ్రామ సర్పంచ్ ఏకగ్రీవంగా ఎన్నికైనప్పటికీ, వార్డు సభ్యుల కోసం పోటీ జరుగుతున్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో పోలింగ్ సామాగ్రిని 20 ప్రైవేటు బస్సులలో 268 పోలింగ్ స్టేషన్లకు తరలించినట్లు తెలిపారు. మండలంలోని 33 గ్రామ పంచాయతీలకు సర్పంచ్ గా 88 మంది పోటీలో ఉన్నారని ఆమె వివరించారు. మండలంలోని 33 గ్రామ పంచాయతీలకు జరుగుతున్న ఎన్నికలలో 21, 227 మంది పురుషులు, 21,421 మంది స్త్రీలు, ముగ్గురు ఇతరుల తో కలిపి మొత్తం 42,651 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని ఆమె వెల్లడించారు. పోలింగ్ సజావుగా జరగడానికి 294 మంది ప్రిసైడింగ్ అధికారులు,354 మంది ఓ పి ఓ.లు, 33 మంది స్టేజ్ టు అధికారులు విధులు నిర్వహించనున్నారని ఆమె పేర్కొన్నారు. పోలింగ్ ఉదయం 7.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 వరకు ఉంటుందని ఆమె తెలిపారు. భోజన సమయం తర్వాత ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఆమె తెలిపారు. ఎన్నికల పోలింగ్ నిర్వహణలో ఉన్న ప్రతి ఒక్కరికి , ప్రత్యేకించి మహిళలకు అన్ని సదుపాయాలు కల్పించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్, ఎన్నికల పర్యవేక్షకురాలు పందల విజయలక్ష్మి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రామారావు, జి. సునిత , ఎస్సై ముత్యాల రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపో మానుకోటలోనే ఏర్పాటు చేయాలి

### మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్



**మహబూబాబాద్ డిసెంబర్ 16(నినాదం):** రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపోను మానుకోట (మహబూబాబాద్) లోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అఖిలపక్ష కమిటీ మరియు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ డిమాండ్‌ను బలంగా వినిపించేందుకు వివేకానంద సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు.

**ర్యాలీ ముఖ్యాంశాలు**
రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపోను మహబూబాబాద్ నుండి వేరే జిల్లాకు తరలించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ నాయకులు నినాదించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మహబూబాబాద్ లో ఏర్పాటు చేయాల్సిన డిపోను వేరే జిల్లాకు తరలించే ప్రయత్నం చేస్తే, తమ నిరసనలో భాగంగా మహబూబాబాద్ రాళ్లకు పని చెప్పాల్సి వస్తుంది అంటూ ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను తీవ్రంగా హెచ్చరించారు. ఈ డిమాండ్ సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

**విద్యార్థి సంఘాలచే విద్యార్థుల మానవ హారం ఉద్యమ స్ఫూర్తితో నిర్వహణ**
మహబూబాబాద్ కు రైల్వే మెగా మెయిన్ టేనేన్స్ డిపో సాధనకు స్థానిక కుమరంభీమ్ విగ్రహం నుండి విద్యార్థు ర్యాలీ నిర్వహించి ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాధన కమిటీ బాధ్యులు మాట్లాడారు. దక్షిణమధ్య రైల్వే జోన్ పరిధిలోని మహబూబాబాద్ లో 908.15 కోట్ల తో మెగా మెయిన్టెనెన్స్ డిపో ఏర్పాటు చేయుటకు అక్టోబర్ లోనే ఉత్తర్వులు విడుదల చేయడం జరిగినది. ఈ డిపో లో పీరియాడికల్ ఓవర్హాలింగ్, రెగ్యులర్ ఓవర్హాలింగ్, సిక్ లైన్, ట్రైన్ ఎగ్జామినేషన్ వంటి సదుపాయాలు ఉంటాయి. దీనివలన ఈ ప్రాంతం లో పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. కావున ఈ మెగా డిపో ను వదులు కోవడానికి ఇక్కడి ప్రజలు సిద్ధంగా లేరని, రైల్వే అధికారులు తమ నివేదికలో మహబూబాబాద్ డిపో ఏర్పాటుకు అనువైన ప్రాంతంగా గుర్తించాలి. ఇప్పటికే ఈ డిపో సాధనకు స్థానిక ప్రజాప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వం అనుకూలంగానే ఉంది. రాజకీయంగా ఇక్కడినుండి తరలించే ప్రయత్నాన్ని ఉద్యమ స్ఫూర్తితో అన్నీ రాజకీయ, కుల, ప్రజా, ఇతర సంఘాలు అడ్డుకునే విదంగా ఒకే గొంతుకతో పోరాడుదామని వక్తలు తెలిపారు.

## ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి

### జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి



**మహాదేవపూర్ డిసెంబర్ 16,(నినాదం):** జి శంకర్ భూపాలపల్లి జిల్లామూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సిబ్బందితో ఆమె మాట్లాడుతూ ఎన్నికల సామాగ్రి లిస్టు ప్రకారం పరిశీలించి తనికి చేసుకోవాలన్నారు. ఏదైనా సమస్య తలెత్తితే జోనల్ రూట్ అధికారులు తెలియజేయలని సూచించారు. ఎన్నికల నియమాలను పాటించి ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. రూట్ జోనల్ నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండి ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పరిష్కరించాలని ఆమె సూచించారు. పోలింగ్ కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత సామాగ్రిని జాగ్రత్తగా సీలువేసి డిపాజిట్ చేయాలని వివరించారు. మహాదేవపూర్ మండలంలోని 18 గ్రామ పంచాయతీలకు సంబంధించిన పోలింగ్ సామాగ్రి ఎన్నికల సిబ్బంది తరలించే ప్రక్రియను ఆమె పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు సమయంలో ఎన్నికల సిబ్బంది ఎన్నికల భత్యం రవాణా తదితర సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఆమె జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఆమె వెంట జిల్లా అసిస్టెంట్ పోలింగ్ అధికారి ఎంపీడీవో రవీంద్రనాథ్ తహసిల్దార్ రామారావు తదితరులు ఉన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

బుధవారం 17 డిసెంబర్ 2025


## జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీలకు స్వరూప ఎంపిక



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 16 (నినాదం)** జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీ పట్టణంలో డిసెంబర్ 18 నుండి 22 వరకు జరిగే జాతీయస్థాయి అండర్ 17 ఫుట్బాల్పోటీలకు గోపాల్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని స్వరూపఎంపికైందని వ్యాయామ ఉపాధ్యాయులు జి.సురేందర్ రెడ్డి తెలిపారు. నవంబర్ నెలలో నల్గొండలో జరిగిన రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీల్లో గోల్ కీపర్ గాఅత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందని ఆయన చెప్పారు.గతంలో కల్వకుర్తిలో జరిగిన సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్ లోస్వరూప పాల్గొన్నదని, ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్లో మూడుసార్లుపాల్గొనడం జరిగిందని ఆయన తెలిపారు. మధ్యప్రదేశ్ లో సబ్ జూనియర్ నేషనల్టోర్నమెంట్లో కూడా పాల్గొనడం జరిగిందని, కల్వకుర్తిలో జరిగిన సబ్ జూనియర్రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ గోల్ కీపర్ గా అవార్డు సాధించడం జరిగిందనిచెప్పారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన స్వరూప ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగస్వామి, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు

## గ్రామాలను సర్వోతో ముఖాభివృద్ధి సాధించేలా కలిసి పని చేయాలి

### -సర్పంచు ఉప సర్పంచులను సన్మానించిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 16 (నినాదం) :** మొదటి విడత, రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులందరూ గ్రామ సర్వతోముఖాభివృద్ధికినిత్యం కృషి చేయాలని, గ్రామాల అభివృద్ధికి తాను ఎల్లవేళలా సహకరిస్తారనివనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.సవాయిగూడెం సర్పంచ్యామిని సురేష్ కుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ నరసింహ, వార్డు సభ్యులు దేగరాజేశ్వర్ రెడ్డి, సైదమ్మ, చింతల శీను, గంధం కృష్ణయ్య లను మంగళవారంఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి అభినందించారు.మెంటే పల్లి సర్పంచ్ చిన్నపాక రాములు,ఉప సర్పంచ్ మంద కృష్ణయ్య,వార్డ్ సభ్యులు శృతి, అలివేలు, విజయకుమార్, రవికుమార్, కాశీం నగర్ గ్రామసర్పంచ్ కుడికిల్ల వెంకటేష్, ఉప సర్పంచ్ గోపాల్ నాయక్, వార్డు సభ్యులురేవల్లి లావణ్య, తెలుగు కృష్ణయ్య, జి.పావని, రేవల్లి భారతి, కుడికిల్లశ్రీను, ఆదిరాల గణేష్, చిమనగుంట పల్లి గ్రామ సర్పంచ్ నీలమ్మ, ఉపసర్పంచ్శివకుమార్, వార్డు సభ్యులు నారాయణ విజయలక్ష్మి, పీ.లక్ష్మి, మల్లమ్మ,తూర్పు తాండ సర్పంచ్ సాలమ్మ బాలు, ఉపసర్పంచ్ గోపాల్ నాయక్, వార్డుసభ్యులు సీతమ్మ, మీరమ్మ, చౌక్లి, పెద్దతాండ సర్పంచ్ ఆర్. జయమ్మ రూప్సింగ్, ఉప సర్పంచ్ పార్వతి, వార్డు సభ్యులు శాంతమ్మ పిక్లీ, గోవిందమ్మ,దేవమ్మ, నాచహళ్లి గ్రామ సర్పంచ్ అబ్దుల్లా, ఉపసర్పంచ్ చంద్రమౌళి, వార్డుసభ్యులు చిట్టెమ్మ, రమేష్, పరమేశ్వర్, మొగులయ్య, తులసిలను ఎమ్మెల్యేశాలువాలతో సత్కరించి అభినందించారు.దత్తాయపల్లి గ్రామ సర్పంచ్ వెంకటయ్య,ఉపసర్పంచ్ వి.కిషన్, వార్డు సభ్యులు అలివేలమ్మ, మల్లేష్, లక్ష్మివెంకటయ్య, దేవమ్మ,పెద్దగూడెం తండా సర్పంచ్ వాల్య నాయక్, ఉపసర్పంచ్ అబ్దుల్లా, వార్డుసభ్యులు జాంప్లా, రవీందర్ ,జయమ్మ, మోహన్, పార్వతమ్మ, పామిరెడ్డిపల్లిగ్రామ సర్పంచ్ మంజుల శ్రీశైలం, ఉప సర్పంచ్ రాములమ్మ, వార్డు సభ్యులుశంకర్, లక్ష్మి, భాస్కర్, కావలి కృష్ణ, మల్లయ్య, కావలి నరేష్,ఉప్పరపల్లి, లక్ష్మిలను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి అభినందించారు.వీరితోపాటు వెంకటాపురం,గౌరీదేవి పల్లి, కిష్టగిరి,అప్పయిపల్లి గ్రామాలలో గెలుపొందిన వార్డు సభ్యులను ఎమ్మెల్యేఅభినందించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## రోడ్డెక్కిన పత్తి రైతులు



**చింతపల్లి, డిసెంబర్ 16 ( నినాదం)** పత్తి కొనుగోలు కేంద్రాలలో పత్తి రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, పత్తి ని కొనుగోలు చేయడంలో కుంటి సాకులు చెబుతూ తమ పత్తిని కొనుగోలు చేయడంలో నిరాకరిస్తున్న బయ్యర్ (కొనుగోలుదారుడు) పట్ల నిరసన వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని హైదరాబాద్ , నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారిపై మంగళవారం భారీ ఎత్తున పత్తి ట్రాక్టర్ల ను నిలిపివేసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల పత్తి రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. నిజమైన రైతులు ట్రాక్టర్లు, ఎడ్లబండ్లతో తీసుకువచ్చిన పత్తి నాసిరకంగా ఉందని, కొనుగోలు చేయడానికి నిరాకరిస్తున్నట్లు తెలిపారు. అదే సమయంలో లారీలలో వచ్చిన పత్తిని అడ్డదిడ్డంగా కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆరోపించారు. తమ పత్తిని కొనుగోలు కేంద్రంలో విక్రయించడానికి స్లాట్ బుక్ చేసుకుని వచ్చినా గాని తమ పత్తిని కొనుగోలు చేయడం లేదని నానా రకాలుగా బయ్యరు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని వారు ఆరోపించారు. తమ పత్తి నాణ్యతగా ఉన్నప్పటికీ కొనుగోలు చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఒకసారి పత్తిని కొనుగోలు కేంద్రానికి తీసుకురావడానికి ట్రాక్టర్ కు ఒకరోజు మూడు వేల రూపాయల కిరాయి చెల్లించాల్సి ఉంటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేవిధంగా తమ పత్తిని కొనుగోలు చేయలేక పోతే తాము పండించిన పంటకు వచ్చిన డబ్బు పూర్తిగా ట్రాక్టర్ కిరాయికి మాత్రమే చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది రైతుల వద్ద మాత్రమే పత్తి కొనుగోలు చేస్తున్న బయ్యర్ పై ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. కొన్ని పత్తి మిల్లులలో పత్తి ఎంతో నాసిరకంగా ఉన్నా గానీ కొనుగోలు చేస్తున్న భయ్యర్ ను ప్రభుత్వం వెంటనే తొలగించాలని రైతులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ ఆవేదనను అర్థం చేసుకోవాలని రైతులు కోరారు. రైతుల రాస్తారోకో ను విలవింపజేయడంలో స్థానిక ఎస్సై ముత్యాల రామ్మూర్తి రైతులతో ముచ్చటించారు. పత్తి కొనుగోలు కేంద్రం పట్ల రైతులు ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తారని ఎస్సై రామ్మూర్తి హామీ ఇవ్వడంతో రైతులు రాస్తారోకో విరమించుకున్నారు.

## కిలారు కోటేశ్వరరావుకి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**ఖమ్మం, డిసెంబర్ 16(నినాదం):** ఖమ్మం నగర పరిధిలోని 14వ డివిజన్ మధురనగర్ నివాసి కిలారు కోటేశ్వరరావు అనారోగ్యంతో ఈరోజు ఉదయం మృతి చెందారు. వారి మృతికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్, కార్పొరేటర్ కూరాకుల వలరాజు,నాయకులు జోకుపర్తి ప్రభాకర్ తదితరులు..

# పంచాయతీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

### ప్రశాంత వాతావరణంలో ఓటుహక్కు వినియోగించుకోవాలి

### ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు 570 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ పూర్తయ్యే వరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు కాటారం సబ్ డివిజన్ లోని కాటారం,ముత్తారం, మహాదేవపూర్, కొయ్యూరు గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పోలింగ్ ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేలా 570 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పూర్తిస్థాయి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాలను విడిచిపెట్టరాదని ఆదేశించారు. రూట్ మొబైల్ అధికారులు తమకు కేటాయించిన రూట్లలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద లేదా రూట్లలో ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే చిన్న సంఘటన ఎదురైన వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు పూర్తయ్యే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉందని తెలిపారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన అనంతరం గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు, సభలు, బైక్ ర్యాలీలు, డీజే కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఎలాంటి విజయోత్సవ కార్యక్రమాలకు అనుమతి లేదన్నారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ఎస్పీ తెలిపారు.

## వాట్సాప్ సందేశాలపై అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** వాట్సాప్లో జిల్లా కలెక్టర్ ఫోటోను ఉపయోగించి డబ్బులు పంపాలని కోరుతూ నకిలీ సందేశాలు పంపిస్తున్న ఘటనలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. తన ఫోటోను ప్రొఫైల్గా పెట్టుకొని కొందరు దుండగులు వివిధ వ్యక్తులకు, అధికారులకు వాట్సాప్ సందేశాలు పంపి డబ్బులు పంపించాలని అడుగుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి సందేశాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ స్పందించవద్దని, ఎలాంటి లావాదేవీలు చేయవద్దని ప్రజలకు సూచించారు. జిల్లా కలెక్టర్ పేరు, ఫోటో లేదా హెూదాను ఉపయోగించి వచ్చే సందేశాలు నకిలీవని, తన తరపున వ్యక్తిగతంగా గానీ, వాట్సాప్ ద్వారా గానీ డబ్బులు అడగబోనని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి నకిలీ మెసేజీలు అందిన వెంటనే సంబంధిత వాట్సాప్ నంబర్లను బ్లాక్ చేయాలని, సైబర్ క్రైమ్ పోలీసులకు లేదా సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## రాబోయేది బీఆర్ఎస్ పార్టీ ప్రభంజనమే



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 16 (నినాదం) :** రాబోయేది బీఆర్ఎస్ పార్టీ ప్రభంజనమేనని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. రెండవ విడత సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన వనపర్తి మండలం నాగమ్మ తాండ బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ రాజి గోవింద నాయక్, ఉప సర్పంచ్ హనుమంతు నాయక్, వార్డు సభ్యులను మంగళవారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి శాలువాలతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి అద్భుతమైన విజయాన్ని అందించిన ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు.అధికార పార్టీ అరాచ కాలకు, దౌర్జన్యాలకు ఎదురొడ్డి వీరోచితంగా పోరాడిన నాయకులకు,కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీపై ఉన్న వ్యతిరేకత ఈ ఎన్నికల్లో ప్రస్ఫుటించిందని, రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమని స్పష్టమైందని అన్నారు. గెలిచిన సర్పంచులు కష్టపడి పని చేసి ప్రజల మన్ననలు పొందాలని విజ్ఞప్తి చేశారు.రాబోవు ప్రభుత్వంలో అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## పోలింగ్ మెటిరియల్ పంపిణీ పరిశీలించిన అదనపు కలెక్టర్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్, మహాముత్తారం మండలాలలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ మెటీరియల్ పంపిణీ ప్రక్రియను రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మంగళవారం పరిశీలించారు.మల్హార్, మహాముత్తారం మండలాలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలలోఏర్పాటు చేసిన పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాలను ఆయన సందర్శించి,పోలింగ్ సిబ్బందికి అందజేస్తున్న సామగ్రిని సమగ్రంగా పరిశీలించారు.బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్కు అవసరమైన ఇతర సామగ్రిసరైన విధంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా తీసుకున్నారా లేదా అనే అంశాలనుఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులతో మాట్లాడి, పోలింగ్ రోజు విధులు అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. మెటీరియల్ స్వీకరించినఅనంతరం ప్రతి అంశాన్ని మరోసారి జాగ్రత్తగా పరిశీలించుకుని, ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పోలింగ్ రోజు శాంతిభద్రతలు, ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు, క్రమబద్ధమైన పోలింగ్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులనుఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు రవి కుమార్, శ్రీనివాస్,ఎంపిడిఓలు క్రాంతి కుమార్, నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**జయశంకర్ భూపాలపలి బ్యూరో, (నినాదం):** జిల్లాలోని ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుతంగా,నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికలఅధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ విజ్ఞప్తి చేశారు. జిల్లాలో కాటారం,మల్హార్, మహదేవపూర్, మహా ముత్తారం మండలాల్లో మూడో దశ గ్రామ పంచాయతీఎన్నికల పోలింగ్కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయనతెలిపారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుండి.మధ్యాహ్నం వంటి గంట వరకేజరుగుతుందని ఓటర్లు నిర్దేశించిన సమయంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలనిసూచించారు. మూడో దశలో మొత్తం 81 గ్రామ పంచాయతీలలో ఎన్నికలు నిర్వహణకు 696పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, 98,052 మంది ఓటర్లు ఓటు హక్కువినియోగించుకోనున్నారని,వారిలో పురుషులు 47,674 మంది, మహిళలు 50,368మంది ఇతరులు10 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఈదశలో 3 గ్రామ పంచాయతీలు,126 వార్డులు ఏకగ్రీవమయ్యాయని, మిగిలిన గ్రామపంచాయతీల్లో సర్పంచ్ పదవులకు 296 మంది, వార్డు సభ్యులకు 1,347 మందిఅభ్యర్థులు పోటీలో ఉన్నారన్నారు. పోలింగ్ నిర్వహణకు 1,887 మంది పోలింగ్సిబ్బంది పాల్గొంటున్నారని వారిలో పోలింగ్ అధికారులు 835, సహాయ పోలింగ్అధికారులు 1052 మంది ఉన్నారని పేర్కొన్నారు.

అదనంగా 15 మంది జోనల్అధికారులు, 30 మంది రూట్ అధికారులు, 32 మంది మైక్రో అబ్జర్వర్లు విధులునిర్వహి స్తున్నట్లు తెలిపారు. క్రిటికల్, సెన్సిటివ్ పోలింగ్కేంద్రాలుగా గుర్తించిన కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు 35పోలింగ్ కేంద్రాల్లో వెబ్కాస్టింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. వెబ్కాస్టింగ్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంతో పాటు రాష్ట్రఎన్నికల కార్యాలయంనకు అనుసంధానం చేయడం ద్వారా నిశిత పర్యవేక్షణచేయనున్నట్లు తెలిపారు. పోలింగ్ నిర్వహణ కోసం అవసరమైన 825 బ్యాలెట్బాక్సులు సిద్ధం చేయగా, భద్రత, మౌలిక సదుపాయాలు, శాంతియుత వాతావరణం కోసంఅన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. శాంతి భద్రతల దృష్ట్యా 144 సెక్షన్ అమలులో ఉంటుందని ప్రజలు యంత్రాంగానికి సహకరించాలని సూచించారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన పోలీసులు



**మునుగోడు డిసెంబర్ 16 (నినాదం)** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలలో భద్రత భావన పెంపొందించేందుకు మునుగోడు నియోజకవర్గం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ సర్కిల్ పరిధిలో మంగళవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. డిసెంబర్ 17 బుధవారం జరగనున్న మూడో విడత ఎన్నికల నేపథ్యంలో , చౌటుప్పల్ మండల పరిధిలోని మల్కాపురం గ్రామంలో ఈ మార్చ్ ఫ్లాగ్ జరిపారు. ఎన్నికల సమయంలో ప్రజలు భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా ఓటు వేసెల సురక్షిత వాతావరణం కల్పించడమే పోలీసుల లక్ష్యమని సీఐ మన్మధకుమార్ తెలిపారు. చట్ట విరుద్ధం పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.

## కుమ్మరి బాలస్వామిని పరామర్శించిన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 16 (నినాదం)** వనపర్తి మండలం చిట్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుమ్మరి బాలస్వామికి ఆకస్మిక నొప్పి రావడంతో వనపర్తి లోని పల్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం ఆసుపత్రికి వెళ్లి కుమ్మరి బాలస్వామిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు నిరంజన్ రెడ్డి సూచించారు.మాజీ మంత్రి వెంట చిట్యాల మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు, ప్రేమనాథ్ రెడ్డి, ఇమ్రాన్, జోహేబ్ హుస్సేన్, సయ్యద్ జమీల్, చిట్యాల రాము, మంద రాము, రాము, ముద్దు సార్, ముని కుమార్, సతీష్, కర్ణాకర్, సుధాకర్, కృష్ణయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

### -కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం: శ్రీహరి రావు

### - హస్తం పార్టీలో చేరిన యాకర్ పల్లి సర్పంచ్ దివ్య.



**నిర్మల్ ప్రతినిధి, (సారంగాపూర్) డిసెంబర్ 16.(నినాదం):** గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని నిర్మల్ నియోజకవర్గం ఇంచార్జి కూచాడి శ్రీహరి రావు అన్నారు. సారంగాపూర్ మండలం యాకర్ పల్లి గ్రామంలో రెండవ విడత సర్పంచ్ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి సర్పంచ్ గా గెలిచిన వడ్లకొండ దివ్య నవీన్ మంగళవారం హస్తం పార్టీలో చేరారు. ఆమెకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాలను పట్టించుకోకపోవడంతో గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కరువై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే గ్రామాల్లో అభివృద్ధి తిరిగి మొదలైందని, రెండేళ్ల నుంచి గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడం కోసం కాంగ్రెస్ లో చేరిన సర్పంచ్ దివ్యను ఆయన అభినందించారు. ఇందులో మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హదిల్, మాజీ జెడ్పిటిసి పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, అయిర నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్కు కరీంనగర్ చెందిన పేరాల అమన్ రావు ఎంపిక




**కరీంనగర్, డిసెంబర్ 16(నినాదం):** కరీంనగర్ జిల్లా నుండి మొట్ట మొదటి సారిగా ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ కు కరీంనగర్ నగరానికి చెందిన పేరాల అమన్ రావు ఎంపిక అవడం హర్షనీయమని బీజేపీ నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ లో సోమవారం రోజు పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ.... పేరాల అమన్ రావు ఇప్పటికే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, అండర్ 19, అండర్ 23 లో చాలా గొప్ప నైపుణ్యాన్ని ప్రదర్శించారని అన్నారు. అండర్ 23 ముస్తాక్ అలీ క్రికెట్ టోర్నమెంట్ ఆటలో 160 స్ట్రైక్ రేట్ తో గొప్పగా ప్రదర్శించి.250 పైగా స్కోర్ సాదించారని తెలిపారు. కరీంనగర్ హిందు క్రికెట్ టీంకు చెందిన మధుకర్ రావు కుమారుడు అమన్ కావడం విశేషం అన్నారు. ఐపిఎల్ కు ఎంపిక అయిన అమన్ ఐపిఎల్ మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్ టీం తరుపున గొప్ప ప్రదర్శన ఇచ్చి కరీంనగర్ జిల్లాకు తెలంగాణ రాష్ట్రం పేరును నిలబెట్టేలాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అమన్ రావు ఐపిఎల్ మ్యాచ్ లో గొప్ప నైపుణ్యం తో ప్రదర్శన ఇవ్వాలని కరీంనగర్ జిల్లా ప్రజల పక్షాణ శుభాకాంక్షలు తెలిపారు. అమన్ రావుకు విదేశీ పాస్ పోర్ట్ లేక పోయినా కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెల్లడంతో వెంటనే స్పందించి ఒక్క రోజులో పాస్ పోర్ట్ ఇప్పించి సహాకరించి ఆక్షన్ లో పాల్గొనేలా చేసిన బండి సంజయ్కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.